TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 60 | శనివారం, సెప్టెంబర్ 12, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 60 | 12-09-2026 (SATURDAY) | PAGES: 4 | RS : 5/-

విలేకరులు కావలెను

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో అతితక్కువ సమయంలో గుర్తింపు, ప్రజాధరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక రంగంలో ముందుకు దూసుకువెళుతూ.. అందరినీ ఆకట్టుకున్న

'ఆదాబ్ సైబరాబాద్' దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

సంప్రదించాల్సిన నెంబర్
8686861338

## రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి..

# కేంద్రం ముందుకు రావాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** రీజినల్ రింగ్ రోడ్డు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర

## మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు:

- శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి
- ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస



శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు.సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు.పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి.



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన భేటీపై సాగుతున్న ప్రచారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెరదించారు. ముఖ్యమంత్రి, తాను ఎప్పుడూ కలహించుకోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కి, నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల నిమిత్తం వారిని కలవడం అనివార్యమని, దీనికి రాజకీయ అర్థాలు ఆపాదించవద్దని కోరారు. ముఖ్యమంత్రితో తనకు అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి సహజమైనవని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పదవి కోసం తాను ముఖ్యమంత్రికి లొంగిపోయినట్లు కొందరు, ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని మరికొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. "ముఖ్యమంత్రిని కలిస్తే లొంగిపోయినట్లు, కలవకపోతే దూరం పెరిగినట్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నేను, సీఎం ఘర్షణ పడాలని కొందరు ఆశిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీలో న్యాయం జరగట్లేదు..

# అందుకే ఢిల్లీలో ఫిర్యాదు చేశాం



**హైదరాబాద్:** అసెంబ్లీ ముందు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై దాడి జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో అసెంబ్లీ గేటు వద్ద రసాభాస జరిగింది. ఈ సంఘటన కౌరవసభను తలపిస్తోంది. మహిళా ఎమ్మెల్యేల జుట్టుపట్టుకుని లాగారు. పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారు. పోలీసుల గొడవల్లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కింద పడిపోయారు. 30ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మమ్మల్ని అసెంబ్లీ లోపలికి ఎందుకు అనుమతించలేదు. కనీసం మహిళా ఎమ్మెల్యేలనైనా అనుమతించమని అడిగితే పోలీసులు వినిపించుకోలేదు. ముఖ్యమంత్రే మాపై దాడికి ఆదేశాలు జారీచేశారని నేను నమ్ముతున్నాను' అని సబిత పేర్కొన్నారు.'అసెంబ్లీ సమావేశంలో అయినా మాపై జరిగిన దాడి గురించి చర్చ జరుపుతారనుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి, డీజీపీ ఈ సంఘటన గురించి మాట్లాడుతారని అనుకున్నాం. కానీ ఎవరూ నోరు మెదపలేదు. మాపై దాడిచేసి, మాపైనే కేసులు పెట్టారు. ఎమ్మెల్యేలు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేశారు. స్పీకర్‌ను మా ఎమ్మెల్సీ ఏమో అన్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇంటిపైకి చావుడప్పు కొట్టమని మనుషుల్ని పంపారు. ఇవన్నీ సీఎం డైరెక్షన్‌లోనే నడిచాయి. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడులకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. మాకు జరిగిన అవమానాన్ని సభలో చెప్పుకునేందుకూ అవకాశమివ్వలేదు. మాకు అసెంబ్లీలో న్యాయం జరగలేదు.. అందుకే ఢిల్లీకి వచ్చాం. ఇది ముఖ్యమంత్రి సిగ్గుపడాల్సిన విషయం' అని సబిత మండిపడ్డారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సబిత అన్నారు.

## సంక్షేమ క్యాలెండర్


# రూపొందించండి



**అమరావతి, సెప్టెంబర్ 11:** వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ క్యాలెండర్ రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఏయే సంక్షేమ పథకాలు.. ఏయే తేదీల్లో ఇస్తున్నామనే అంశాన్ని తేదీలతో సహా వెల్లడించాలని సూచించారు. సంక్షేమం కింద అందిస్తున్న నగదు సద్వినియోగం చేసుకునే అంశంపై.. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు.కులవృత్తులకు సంబంధించి వాల్యూ అడిషన్ చేసేలా.. కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. చేనేత, చేతి వృత్తుల కేంద్రాలను ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సంక్షేమ పండగలు చేద్దామని వారికి వివరించారు. కాపు కార్పొరేషన్ లోన్‌ల విషయంలో.. ఎక్కడైనా నిధులు ఉండిపోతే వాటిని వెంటనే వాడాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నిధులు లేకపోతే తన దృష్టికి తీసుకురండి.. వెంటనే మంజూరు చేస్తానని అన్నారు. ఫ్యామిలీ మ్యాపింగ్ పేరుతో ఇష్టానుసారం పెన్షన్లు, ఇళ్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది కరెక్ట్ కాదు. అని చెప్పారు. పెద్ద బాలకు అధిక ప్రయోజనాలు కల్పించేలా.. పాలసీలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే రేవంత్ రెడ్డి

# భూముల గురించి ఆలోచిస్తున్నాడు



**హైదరాబాద్:** కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే సీఎం రేవంత్ రెడ్డి భూముల గురించి ఆలోచిస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత జాబితా స్కాంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో నేడు 22ఏ భూముల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్ భూముల చుట్టూ తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటి రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారారని విమర్శించారు.ఒక్క కలం పోటుతో ఊళ్లకు ఊళ్లను 22ఏలో పెట్టిస్తున్నారు. గ్రామాలకు గ్రామాలను 22ఏలో పెట్టడమేంటని ప్రశ్నించారు. భూమి ప్రజల ఆస్తి, వారి హక్కు అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఈ ప్రభుత్వం భూమిని మార్కెట్ వస్తువులా చూస్తున్నది. నిన్నటి వరకు హైడ్రా, నేడు 22ఏ పేరుతో ప్రజలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వమే ప్రజలకు భరోసా లేకుండా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇక ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్‌ఎక్స్చేంజ్‌లో కుదువపెట్టి 10 వేలే కోట్ల అప్పు తీసుకొచ్చారు. రేవంత్ ఏం చేసినా దానికి వెనుక భూములను కాజేసే కుట్ర ఉంటుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే 30 పర్సంటేజ్ ప్రభుత్వం అంటున్నారని గుర్తు చేశారు.మేము సెంటు భూమి కూడా 22ఏ లిస్టులో పెట్టలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పెట్టిందని మంత్రి పొంగులేటి అంటున్నాడు. కానీ వివిధ జిల్లాల్లో పెద్ద ఎత్తున 22ఏ లిస్టులో పెడుతూ కలెక్టర్లకు లేఖలు రాసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. వారు సీసీఎల్ ఆదేశాలతోనే ఇలా చేశామని చెప్తున్నారు. భూభారతిలో దేవాదాయ, వక్ఫ్ భూములు లేవు. పెట్టాల్సినవి పెట్టకుండా ప్రజల ఆస్తులను పెట్టారని విమర్శించారు.

## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

**న్యూ ఢిల్లీ :** భారత విద్యావ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్ష లాది మంది యువత నిజాయతీగా కష్టపడు తున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరు స్తోందని మండిపడ్డారు. వ్యవస్థలోని వైఫల్యా లను ప్రతిరోజూ అనుభవిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొంతును వినడం ద్వారానే ఈ వ్యవస్థను బాగు చేయడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్ లీకులు, అధిక ఫీజులు, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక సదుపాయాల గురించి శుక్రవారం ఎక్స్? వేదికగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు."భారత విద్యా వ్యవస్థ ఏ తరాన్ని అయితే ఉన్నత స్థాయికి తీసుకురావాలో అనుకుంటుందో, అదే తరాన్ని విఫలం చేస్తోంది. అయితే, ప్రతిరోజూ దాని వైఫల్యాలను అనుభవిస్తున్న వారి మాట లు వినడం వల్లే ఆ సమస్యను సరిద్దిదడం సాధ్యమవుతుంది.కోల్పోయారు? విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు, మీ అనుభవాలను నాతో పంచుకోండి."

# తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు'

## అన్నట్లుగా రేవంత్, పొంగులేటి వ్యవహారం



**హైదరాబాద్:** 'తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు' అన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 'కొండల్, తొండల్, అనకొండల్' అన్నట్లుగా కొండల్‌రెడ్డి, తొండల్‌రెడ్డి రాష్ట్రంపై విరుచుకుపడి దోచేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలది అంతులేని దోపిడీ అని, అన్నదమ్ములది దారుణమైన భూబాగోతమని ఆరోపించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, భూముల పరిస్థితిపై అనేక అనుమానాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలో ఆరు నెలల్లోనే కరెంటు, మంచి నీటి సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా కేసీఆర్ ఒకే రోజు పలు జీవోలు ఇచ్చారని తెలిపారు.ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, బాసర నుంచి భద్రాచలం వరకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందించారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రూ.5 లక్షలుగా ఉన్న ఎకరం భూమి విలువ రూ.50 లక్షలకు పెరిగిందన్నారు. దీంతో భూమిని నమ్ముకుంటే నష్టం జరగదనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని, ఆ నమ్మకంతోనే ప్రజలు కొంత భూమిని కొనుగోలు చేసేవారని తెలిపారు.


## పరిగి--లక్నపూర్ రోడ్డు కోసం పాదయాత్రకు సిద్ధమైన సర్పంచ్ అరెస్ట్




**ఆదాబ్ సైబరాబాద్, పరిగి :** శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుండగా మిట్టకోడూరు సర్పంచ్ మాణిక్యాన్ని అదుపులోకి తీసుకున్న పరిగి పోలీసులు పరిగి--లక్నపూర్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులతో కలిసి శుక్రవారం పాదయాత్ర నిర్వహించేందుకు సంకల్పించిన మిట్టకోడూరు సర్పంచ్ మాణిక్యాన్ని పరిగి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామస్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

2024లోనే పరిగి--లక్నపూర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించనున్నట్లు శిలాఫలకం ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ముందుకు సాగలేదని సర్పంచ్ మాణిక్యం ఆరోపించారు. రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామస్తులతో కలిసి శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించి తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అయితే పాదయాత్రకు ముందే పోలీసులు తనను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించడం సరికాదని ఆయన అనుచరులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజా గొంతుకను అణచివేయాలని చూస్తోందని వారు విమర్శించారు. పరిగి--లక్నపూర్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు.

## దళితులను అవమానిస్తే సహించేది లేదు





**అదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి:** కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద దళితులను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దళితుల హక్కులు, గౌరవం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, జాన్సన్, బి-బ్లాక్ అధ్యక్షుడు రొట్టెల ధరన్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, నవీన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గుమండల తండా పాఠశాలలో అంకిత ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ.

**ఎంఈఓ ఈ. వెంకట్ కు ఘన సత్కారం.**





**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** దోమ మండలం గుండాల తండా పాఠశాలలో అంకిత ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, షూస్ తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఈ. వెంకట్ చేతుల మీదుగా విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఈఓ వెంకట్‌ను గ్రామస్తు లు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, హెచ్‌ఎం స్వాతి, గ్రామ పెద్దలు ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, సీఆర్‌పీ రఘుసింగ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో జోనల్ కమిషనర్ ఆకస్మిక పర్యటన

**కాలనీల సమస్యల పరిష్కారానికి చర్యలు**





**అదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్:** మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ శుక్రవారం జవహర్‌నగర్‌లోని పలు కాలనీల్లో ఆకస్మికంగా పర్యటించారు. మాజీ కార్పొరేటర్ బాబుతో కలిసి భక్తబాయి, న్యూ వెంకటేశ్వర, ముత్తుస్వామి కాలనీల్లో ఓపెన్ నాలాలు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాలాల నిర్మాణ పనులను విడతలవారీగా చేపడతామని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి కాలనీ వద్ద వర్షపు నీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమస్యలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు. పర్యటన సందర్భంగా స్థానికులు తమ సమస్యలను నేరుగా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు 70 శాతం పూర్తి

**మిగిలిన పనులు సెప్టెంబర్ 13లోగా పూర్తి చేయాలి: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి**

**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** వినాయక నిమజ్జనానికి సంబంధించి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లు 70 శాతానికి పైగా పూర్తయ్యాయి. మిగిలిన పనులను సెప్టెంబర్ 13లోగా పూర్తి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కోరింది. నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి, చింతల్, గాజులరామారం, జీడిమెట్ల సర్కిళ్లలోని నిమజ్జన ప్రదేశాలను సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్‌తో పాటు ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష



నిర్వహించారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర పనుల్లో 70 శాతానికి పైగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయని ఆకుల సతీష్ పేర్కొన్నారు. నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతి పనిని రికార్డు చేయడం ద్వారా భవిష్యత్‌లో వచ్చే అధికారులకు ఇది మార్గదర్శకంగా, శాశ్వత రికార్డుగా ఉపయోగపడుతుందని తెలిపారు. వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేందుకు మున్సిపల్, ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన అభినందించారు. మిగిలిన పనులను కూడా ఇదే స్ఫూర్తితో వేగంగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ నల్ల జై శంకర్ గౌడ్, డివిజన్ కన్వీనర్లు మాధవులు, శంకర్ గౌడ్, నరసింహ, ఎల్లస్వామి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకానికే పరిమితమైన లక్నపూర్ రోడ్డు!

**రోడ్డు అధ్వానంగా మారి ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?**
**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డిని కలిసిన బాధిత గ్రామాల ప్రజలు.**

**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** పరిగి--లక్నపూర్ ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిట్టకోడూరు, చిగురల్‌పల్లి, లక్నపూర్, గోవిందపూర్, కిష్టమ్మగుడి తండా, పరిగి మున్సిపల్ 8వ వార్డుకు చెందిన గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యను పరిష్కరించాలంటూ శుక్రవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గ్రామస్థులు ఆరోపించారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన రోడ్డు పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయని మండిపడ్డారు.
రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు



నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని వెంటనే పనులు ప్రారంభించి




పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు పనులు ప్రారంభించాలంటూ ఆయా గ్రామాల ప్రజలు పాదయాత్రగా రహదారిపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన లక్నపూర్ రోడ్డు సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. గ్రామస్థుల సమస్యలను విన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి స్పందిస్తూ.. లక్నపూర్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించక పోతే ఆయా గ్రామాల ప్రజల తరఫున తాను కూడా ధర్నాలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రభుత్వంపై పోరాటం చేస్తానని తెలిపారు.

# పరిగి అభివృద్ధికి మరో కీలక ప్రతిపాదన

**విండ్--సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి.**
**శాసనసభలో ప్రభుత్వానికి పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి.**

**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** పరిగి నియోజకవర్గాన్ని విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ఆధునిక విండ్--సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డా. టి. రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ శాసనసభలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావించిన ఆయన. పరిగి ప్రాంతంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను వివరించారు. పరిగి, పూడూరు, కుల్కచర్ల మండలాల్లో ఇప్పటికే సౌర విద్యుత్ ప్రాజెక్టులు



కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అదే సమయంలో పరిగి ప్రాంతం పవన విద్యుత్ ఉత్పత్తికి కూడా అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌరశక్తి, పవనశక్తి వనరులను సమన్వయం చేస్తూ విండ్--సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి తీసుకెళ్లారు.
హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన వివరించారు. దీనివల్ల పరిగి ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలకు ఊతం లభించడంతో పాటు స్థానికంగా ఆర్థిక అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.
పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ పరిగి నియోజకవర్గాన్ని విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాసనసభలో ఈ కీలక ప్రతిపాదనను ప్రభుత్వం ముందుంచడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

# 22ఏ భూములపై బీఆర్‌ఎస్

**బాధితులకు అండగా పోరాటం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**

**అదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై బీఆర్‌ఎస్ పోరుబాటకు సిద్ధమవుతోంది. తెలంగాణ భవన్‌లో కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం 22ఏ బాధితులతో కీలక సమావేశం నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, బాధితులు పాల్గొన్నారు.
పొరపాట్లతో ప్రైవేటు భూములు నిషేధిత జాబితాలోకి?
22ఏ జాబితాలో భూములు చేరడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. భూములపై హక్కులు ఉన్నవారు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావడం



దురదృష్టకరమన్నారు.
బాధితుల పక్షాన బీఆర్‌ఎస్
22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అనర్హంగా నిషేధిత జాబితాలో చేర్చిన భూములను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటం కొనసాగిస్తామని ఎమ్మెల్యే



మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.
22ఏ పేరుతో సామాన్యుల భూములపై ఆంక్షలు విధిస్తే సహించేది లేదని.. బాధితుల హక్కుల కోసం బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

# 70వ ఎస్ జీ ఆఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం చేసిన ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి

**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి మండల స్థాయి క్రీడలు సమ్మక్క సారలమ్మ**
**తాడ్వాయి మండలం కేంద్రం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పి యం శ్రీ పాఠశాల ఇంగ్లీషు మీడియం గ్రౌండ్స్ లో ఏర్పాటు చేయడం జరిగింది**





**ఆదాబ్ సైబరాబాద్,ములుగు :** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో 8 వివిధ పాఠశాలలు జేడీపీ, కే జీ బి వి, ఆశ్రమ పాఠశాల క్రీడాకారులు అండర్ 14 మరియు 16 వయస్సు వారికీ, కోకో, కబడ్డీ, వాలీబాల్ మరియు అథెలెటిక్స్ ముఖ్య అతిథి రేగ కళ్యాణి, ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రారంభం చేశారు, క్రీడాకారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ క్రీడాకారులు చదువు నీ నిర్లక్ష్యం చేయకూడదు, విద్యార్థులు మొబైల్ కి దూరంగా ఉండాలి అన్నారు క్రీడలు మరియు చదువు రెండు విద్యార్థుల భవిష్యత్తుకీ కీలకం అన్నారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి లో రాణించలి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు ఈకార్యక్రమంలో అధ్యక్షత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రేవతి , మండల క్రీడా కన్వీనర్ యం ఈ ఓ గడ్డి శ్రీనివాస్ స్పోర్ట్స్ ఆఫీసర్ యలం ఆదినారాయణ క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ వంక రాంచందర్ ఫిజికల్ డైరెక్టర్ గడ్డం లక్ష్మీనారాయణ , విజయ పి ఈ టీ లు, సతీష్ , కృష్ణ, ఉపాధ్యాయులు మరియు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD
శనివారం,
సెప్టెంబర్ 12, 2026



# షాపూర్‌నగర్ సమస్యలపై కమిషనర్ ఆరా

### 'ఒక రోజు--ఒక వార్డు'లో భాగంగా కాలనీ వాసులతో సమావేశం








**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** షాపూర్‌నగర్ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. 'ఒక రోజు--ఒక వార్డు' కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజన, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో కలిసి శుక్రవారం గాజులరామారం సర్కిల్--57 పరిధిలోని షాపూర్‌నగర్ వార్డు--291లో పర్యటించారు. టీఎస్ఐఐసీ కాలనీ చిన్నారుల పార్కు వద్ద స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, పార్కుల ఆధునీకరణ, వీధిదీపాల మరమ్మతులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వర్షపు నీటి కాలువల నిర్మాణం చేపట్టాలని కోరారు. కాలనీల్లోని ఆక్రమణలను తొలగించడంతోపాటు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ హాళ్లు, మహిళా భవనాలను అభివృద్ధి చేయడంతోపాటు పచ్చదనం పెంపొందించేందుకు గ్రీన్ జోన్లు, చిరు వ్యాపారుల కోసం ప్రత్యేక విక్రయ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు సమర్పించిన వినతులపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రతి సమస్యను పరిశీలించి అవసరమైన చోట త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు. వెంకట్‌రాములు, సహాయ మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఈఈ గోవర్ధన్ గౌడ్, విద్యుత్ విభాగం ఉప కార్యనిర్వహణ ఇంజినీర్ లావణ్య, పారిశుద్ధ్య విభాగం ఉప కార్యనిర్వహణ ఇంజినీర్ నిఖిల్‌రెడ్డి, సహాయ పోలీస్ కమిషనర్ సుమిత్ర, ఇంజినీరింగ్ విభాగం ఉప కార్యనిర్వహణ ఇంజినీర్ మహదేవ్ అనురాగ్, పట్టణ జీవ వైవిధ్య విభాగం మేనేజర్ విజయరాణి, జలమండలి, ఐఎల్ఏ, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికీ ఆసరా పింఛన్ అందే వరకు మా పోరాటం. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ.



జిల్లా అధ్యక్షుడు
కాట కుమారస్వామి
సెల్ నెంబర్: 9491998176

ప్రధాన కార్యదర్శి
మన్యం వీరేందర్ రెడ్డి
సెల్ నెంబర్: 8464096180

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ
వరంగల్ జిల్లా

ఫిర్యాదు / వినతిపత్రం

కు
గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు,
వరంగల్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

తేదీ: 11-09-2026
స్థలం: వరంగల్

విషయం: వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అర్హత ఉన్నప్పటికీ ఆసరా పింఛన్ పొందని వారిని గుర్తించి, గ్రామాల వారీగా సమగ్ర నివేదికలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం ఆసరా పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి గురించి.

మహోదయ,
పై విషయములో వినమ్రంగా తెలియజేయునది ఏమనగా, వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వృద్ధులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అనేక మంది అర్హత ఉన్నప్పటికీ ఇప్పటికీ ఆసరా పింఛన్ అందకుండా ఉన్నారు. కొంతమంది పేర్లు జాబితాలో ఉండి కూడా పింఛన్ నిలిపివేయబడినట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. మరికొందరి దరఖాస్తులు గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం అందుతోంది.

అందువల్ల, మీరు కింది విధంగా చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము:

1. నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హత ఉన్నప్పటికీ ఆసరా పింఛన్ పొందని వారిని గుర్తించాలి.
2. గ్రామాల వారీగా సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన వారి పేర్లతో ప్రత్యేక నివేదికలు తయారు చేయాలి.
3. గతంలో దరఖాస్తు చేసి ఇంకా పింఛన్ రాని వారి దరఖాస్తులను పరిశీలించి, తిరిగి అనుమతించాలి.
4. అనర్హులకు ఇచ్చిన పింఛన్‌లు ఉంటే వాటిని రద్దు చేసి, నిజమైన అర్హులకు మంజూరు చేయాలి.
5. పై చర్యలపై తీసుకున్న నిర్ణయాలను జిల్లా స్థాయి సమీక్ష చేసి, మా సంస్థకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి.

సామాజిక న్యాయం దిశగా మీ కార్యాలయం చొరవ తీసుకొని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందేలా మీరు తగిన ఆదేశాలు జారీ చేయాలని మనవి.

ధన్యవాదములతో,

కాట కుమారస్వామి
జిల్లా అధ్యక్షుడు
సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ
వరంగల్ జిల్లా
సెల్ నెంబర్: 9491998176
గ్రామం: జల్లి

**ఆదాబ్ సైబరాబాద్, వరంగల్ :** నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాల్లో అర్హత ఉన్నప్పటికీ ఆసరా పింఛన్ అందక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సమాచారం పరిరక్షణ కమిటీ ప్రత్యేకంగా చర్యలు చేపడుతోందని జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్ రెడ్డి తెలిపారు. అనేక గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి సమాచారం లేకపోవడం, ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి? ఎవరిని సంప్రదించాలి? దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది? తిరస్కరణకు కారణం ఏమిటి? అనే విషయాలు తెలియకపోవడంతో ప్రభుత్వ సహాయం వారికి అందని ద్రాక్షలా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం పేదల కోసం అందించే సంక్షేమ నిధులు ఎవరి జేబులోకి వెళ్లాల్సినవి కావు... అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి చేరాల్సిన ప్రజా హక్కు" అని వారు స్పష్టం చేశారు. ఒక పేద వృద్ధుడు పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, ఒక వితంతువు తన హక్కు కోసం ఎవరిని అడగాలో తెలియక ఇబ్బంది పడకూడదని, అర్హత ఉన్న దివ్యాంగుడు ప్రభుత్వ సహాయం కోసం నిరాశ చెందకూడదనే ఉద్దేశంతోనే తమ కమిటీ ప్రజల తరఫున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో అర్హత ఉన్నప్పటికీ ఆసరా పింఛన్ పొందని వారిని గుర్తించి, గ్రామాల వారీగా సమగ్రంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి నిబంధనల ప్రకారం పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. "ప్రజలకు సమాచారం అందించడం మాత్రమే కాదు వారి హక్కు వారికి అందేలా చేయడమే మా లక్ష్యం." సమాచారం తెలియక ప్రభుత్వ సంక్షేమానికి దూరమవుతున్న ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడం, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం వచ్చే వరకు ప్రజల తరఫున ప్రశ్నించడం సమాచారం పరిరక్షణ కమిటీ ముఖ్య ఉద్దేశమని కాట కుమారస్వామి, మన్యం వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు. "అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమం అందాలి. ఒక్క అర్హుడు కూడా సమాచారం లేక తన హక్కును కోల్పోకూడదు. పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూడటమే మా సేవకు నిజమైన ఫలితం" అని వారు అన్నారు.

# ట్రాఫిక్ రద్దీపై కొరడా!

### ఆర్‌సీ పురం, కేపీహెచ్‌బీలో జాయింట్ సీపీ ఆకస్మిక తనిఖీలు
### నిర్మాణ పనులతో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### రద్దీ ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
### ప్రగతినగర్, రెమిడీ యూటర్న్‌లలో పరిస్థితులపై ప్రత్యేక పరిశీలన






**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్ :** ట్రాఫిక్ రద్దీ నియంత్రణపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరింత దృష్టి సారించారు. ట్రాఫిక్ నిర్వహణలో అలసత్వానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన.. ట్రాఫిక్ నియంత్రణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, రద్దీ ప్రాంతాల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.
ట్రాఫిక్ సిబ్బంది ప్రతిరోజూ విధులు నిర్వహిస్తున్న కీలక ప్రాంతాలు, అక్కడ ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2025, 2026 సంవత్సరాల ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గణాంకాలను పరిశీలించి.. అమలు చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. రోడ్డు అభివృద్ధి పనులతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.
ఆర్‌యూబీ, లింగంపల్లి ఫ్లైఓవర్, జాతీయ రహదారి--65 అభివృద్ధి పనులను పరిశీలించిన జాయింట్ సీపీ.. పనులు కొనసాగుతున్న సమయంలో వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు.
అనంతరం లింగంపల్లి రైల్వేస్టేషన్‌ను సందర్శించి పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను పరిశీలించారు. రైల్వేస్టేషన్‌కు బస్సు సౌకర్యాలు, రైళ్ల సంఖ్య, ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ప్రయాణికుల రాకపోకలపై వివరాలు సేకరించారు. కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్ యూటర్న్, రెమిడీ యూటర్న్‌లను కూడా జాయింట్ సీపీ స్వయంగా పరిశీలించారు. రద్దీకి కారణాలను గుర్తించి, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కీలక రద్దీ ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ.. సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. వాహనదారులు, పాదచారుల

# జీహెచ్‌ఎంసీకి యాడ్ ఏజెన్సీల బకాయిల చిట్టా.

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలోని అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు భారీగా బకాయిలు పడ్డాయి. ఈ ఏజెన్సీల నుంచి జీహెచ్‌ఎంసీకి సుమారు రూ. 39.74 కోట్లు (ఖచ్చితంగా రూ. 39,74,15,778) రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖ సెప్టెంబరు 10న శాసనమండలిలో ఈ వివరాలను సమర్పించింది. ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం.. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో మొత్తం 452 ఏజెన్సీ ఎంట్రీలు, 1,521 అడ్వర్టైజ్‌మెంట్ యూనిట్లకు సంబంధించి ఈ బకాయిలు పేరుకుపోయాయి. బకాయిదారుల జాబితాలో పలు ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ముఖ్యంగా, యూనియాడ్స్ అనే సంస్థ ఒక్క యూనిట్‌కే అత్యధికంగా రూ. 7.71 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఐ క్యాచ్ కమ్యూనికేషన్స్ మరో యూనిట్‌కు సంబంధించి రూ. 6.47 కోట్లు బకాయిపడింది. అత్యధిక యూనిట్లు కలిగిన సంస్థల్లో ప్రకాశ్ ఆర్ట్స్ ముందు వరుసలో ఉంది. ఈ సంస్థకు చెందిన 53 యూనిట్లకు గానూ మొత్తం రూ. 5.35 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటితో పాటు మీడియా కార్ప్ రూ. 5.06 కోట్లు, సీఎంఎస్ఎస్ రూ. 1.79 కోట్లు, అవుట్‌స్పేస్ అడ్వర్టైజింగ్ రూ. 1.86 కోట్ల చొప్పున బకాయిలు చెల్లించాల్సి ఉంది. అవుట్‌డోర్ ప్రకటనల నియంత్రణ కోసం ప్రభుత్వం ఈ

## ప్రజల సౌకర్యార్థం.. ఎన్టీఆర్ చౌరస్తాలో బస్ షెల్టర్ ప్రారంభం

- ఆర్టీసీ ప్రయాణికులకు మరింత సౌకర్యం
- మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా : ప్రజల సౌకర్యార్థం వికారాబాద్ పట్టణంలోని 29వ వార్డు పరిధిలో గల ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నూతనంగా బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేసి శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లతో కలిసి ఆమె బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. ప్రయాణికులు ఎండ, వర్షాలకు ఇబ్బందులు పడకుండా బస్ షెల్టర్ ఏర్పాటు చేసినట్లు చైర్‌పర్సన్ గడ్డం అనన్య తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాపు శశిరేఖ-మధుకర్, కౌన్సిలర్లు హీరేకర్ రాకేష్, దుర్గం మల్లికార్జున్ గౌడ్, మున్నూరు పుష్పలత-శ్రీకాంత్, కాకి విజయలక్ష్మి-నాగరాజ్, వినోద్, ఎరుకల సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రెడ్డి (చింటూ), మున్సిపల్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల హక్కుల పరిరక్షణే లక్ష్యం.. ఉచిత న్యాయ సేవలపై అవగాహన

- అర్హులైన ప్రతి దివ్యాంగుడు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించిన జిల్లా న్యాయ సేవా సంస్థ




ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా : దివ్యాంగుల హక్కులు, ఉచిత న్యాయ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం కలిగిన వ్యక్తులకు న్యాయ సేవలు అందించేందుకు ఉద్దేశించిన నల్సా--2024 పథకం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సంస్థ వికారాబాద్ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.రాధిక ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం కలిగిన వ్యక్తులతో పాటు ప్రతి దివ్యాంగుడి రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అర్హులైన దివ్యాంగులు ఎలాంటి సంకోచం లేకుండా ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.


జిల్లా సంక్షేమ అధికారి కె.కాంతారావు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు, పునరావాస సేవలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, న్యాయ సేవా సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ దివ్యాంగులకు సేవలను మరింత చేరువ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ రాము, బాలల పరిరక్షణ విభాగం అధికారి శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు, భారత వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు సుధీర్, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నర్సిములు, వికారాబాద్ బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి శ్రీలత, ఇతర అధికారులు, న్యాయవాదులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమం సందర్భంగా దివ్యాంగులకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలు, పరిరక్షణ చట్టాలు, హక్కుల సాధన విధానాలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు.

# కల్తీ పన్నీర్‌పై కొరడా!

- నలుగురు జర్నలిస్టుల పోరాటానికి ఫలితం
- వరుస కథనాలతో కదిలిన అధికార యంత్రాంగం
- సికింద్రాబాద్ నుంచి మేడిపల్లి వరకు కల్తీ దందా బట్టబయలు
- గెజిట్ విడుదలతో కఠిన చర్యలకు రంగం సిద్ధం



O/o Commissioner, Telangana
Standards Authority for Food and
Essential drugs (TG SAFE)

No. 07/FSS/TG SAFE/2026 Dated: 11.09.2026

// PRESS NOTE //

Sub: Food Safety and Standards Act, 2006 – Prohibition of manufacture, processing, storage, distribution, transportation and sale of analogue /non-dairy paneer being manufactured, stored, distributed or sold as "Paneer" or otherwise – Order Notified in official gazette – Issued.
>>> <<<

It is to inform that In exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State issued orders prohibiting the manufacture, processing, packing, storage, distribution and sale of non-dairy/artificial paneer/analogue paneer in any form throughout the State of Telangana for a period of one year with immediate effect from 10.09.2026. The order is notified in the official gazette bearing No 807 Dated 10.09.2026

The copy of the gazette notification is enclosed herewith. Hence, the same may be published in the Print and electronic Media for dissemination of information to the general public.

Sd/-
Commissioner
Telangana Standards Authority
for Food and Essential drugs (TG SAFE)

Copy submitted to:-
The Peshi of Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీర్ దందాపై నలుగురు జర్నలిస్టులు సాగించిన పోరాటం ఫలించింది. కల్తీ పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరా వ్యవహారాలను వరుస కథనాలతో వెలుగులోకి తీసుకురావడంతోపాటు.. అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించింది. కల్తీ పన్నీర్ నియంత్రణకు సంబంధించి తాజాగా గెజిట్ విడుదల కావడంతో అక్రమ దందాకు అడ్డుకట్ట పడే పరిస్థితి ఏర్పడింది.

గౌటి రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు కలిసి కల్తీ పన్నీర్ వ్యవహారంపై సమాచారాన్ని సేకరించారు. సికింద్రాబాద్, తిరుమలగిరి, కుషాయిగూడ, హబ్సిగూడ, మేడిపల్లి తదితర ప్రాంతాల్లో పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరా జరుగుతున్న తీరును వెలుగులోకి తీసుకొచ్చారు. ఎక్కడ తయారవుతోంది? ఎక్కడ ప్యాకింగ్ చేస్తున్నారు? ఏ ప్రాంతాలకు సరఫరా అవుతోంది? అన్న అంశాలపై వివరాలను సేకరించి సంబంధిత అధికారులకు అందించినట్లు వారు తెలిపారు.

### రోడ్డుపైనే ప్యాకింగ్!

హబ్సిగూడ వీధి నంబర్ 8లో రోడ్డుపైనే పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని సైతం అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయినా సకాలంలో స్పందన లేకపోవడంతో అక్రమ కార్యకలాపాలు కొనసాగాయని ఆరోపించారు. మీడియా కథనాలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో పోలీసు, ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.

### కల్తీని ప్రశ్నిస్తే.. జర్నలిస్టులపైనే కేసులా?

కల్తీ పన్నీర్ దందాను ప్రశ్నించి, అధికారులకు సమాచారం అందిస్తున్న తమపై దాడులు జరగడమే కాకుండా కేసులు కూడా నమోదు చేయించారని నలుగురు జర్నలిస్టులు ఆరోపించారు. హబ్సిగూడలో కల్తీ పన్నీర్ సరఫరా, ప్యాకింగ్ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో తమపై దాడి చేశారని తెలిపారు. మహిళా జర్నలిస్టు అని కూడా చూడకుండా దాడి చేయడంతోపాటు అసభ్య పదజాలంతో దూషించి, ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లినట్లు వారు తెలిపారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన వారిపై కాకుండా.. దానిని వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులపైనే కేసులు నమోదు కావడం పట్ల ప్రజల్లోనూ చర్చ జరుగుతోందన్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ కూడా వెలుగులోకి రావాల్సి ఉంది.

### ప్రభుత్వం స్పందించడంపై హర్షం

కల్తీ పన్నీర్ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టడం పట్ల గౌటి రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాము చేసిన ప్రయత్నాలకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించడం సంతోషకరమన్నారు.
గెజిట్ విడుదలతో కల్తీ పన్నీర్ తయారీ, సరఫరాపై నియంత్రణ మరింత కఠినతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ దందాపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### పోరాటం ఆగదు..

కేసులు, ఒత్తిళ్లు వచ్చినా ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై తమ పోరాటం కొనసాగుతుందని జర్నలిస్టులు స్పష్టం చేశారు. కల్తీ ఆహారాన్ని అరికట్టడం ఒక్క శాఖ బాధ్యత కాదని.. మీడియా, పోలీసు, ఫుడ్ సేఫ్టీ విభాగం, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసినప్పుడే అక్రమ దందాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. కల్తీ పన్నీర్ దందా వెనుక ఎవరున్నా, ఎంతటి పలుకుబడి ఉన్నా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. హోంమంత్రి కీలక ఆదేశాలు




**అమరావతి, సెప్టెంబర్ 11:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణ ఒడిశా--ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తీరం వెంబడి గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు. ముఖ్యంగా రానున్న మూడు రోజుల పాటు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.వర్షాల ప్రభావంతో ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అల్పపీడనం పరిస్థితిపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు సముద్రంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ 112, 1070, 1800 425 0101 కంట్రోల్ రూమ్ నంబర్లను అందుబాటులో ఉంచింది.

# లోకేశ్ సవాల్‌కు నేటికి స్పందించని జగన్:

**విజయవాడ, సెప్టెంబర్ 11:**

కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్ష నిర్వహించిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. దీనిపై తప్పుడు ప్రచారం మానుకోవాలంటూ పులివెందుల ఎమ్మెల్యే, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఆయన హితవు పలికారు. మరో మూడు డీఎస్సీలను మంత్రి లోకేశ్ నిర్వహించి తీరుతారని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. శుక్రవారం విజయవాడలో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ బహిరంగ చర్చకు రెడీ అని సవాల్ చేస్తే.. దానిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంతవరకు స్పందించ లేదని అన్నారు. డీఎస్సీ ద్వారా16 వేల మందికి ఉద్యోగాలు ఇస్తే ఓర్వలేక పోతున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. వైసీపీ నేతలు చెబుతున్న అబద్ధాలను ఎవరూ నమ్మరని.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.సాక్షి పేపర్‌లో రాసేది.. ఆ చానెల్‌లో చూపే దానిలో ఏదీ నిజం ఉండదని అసహనం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ కోటాలో పరీక్షలు ఉండవని కూడా వాళ్లకి తెలియదన్నారు. స్పోర్ట్స్ కోటాలో కేటాయింపులు నేరుగా ఉంటాయని వివరించారు. మెరిట్ కోటా ప్రకారం ఎంపికలు ఉంటాయని వివరించారు. డీఎస్సీకి,



ఎపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి వైసీపీ అధినేత వైఎస్ జగన్ అని వ్యంగ్యంగా అన్నారు. బాబాయికి గొడ్డలి పోటు వేసి.. గుండె పోటు అని అబద్ధాలు ప్రచారం చేసిన చరిత్ర జగన్‌దని చెప్పారు. ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం చేస్తున్న రామకృష్ణకు డీఎస్సీలో ఉద్యోగం వచ్చిందని వివరించారు. అతడి విషయంలో జగన్ పత్రికలో అబద్ధాలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు సజీవ సాక్ష్యం రామకృష్ణ ఇక్కడే ఉన్నారని తెలిపారు.కోడి కత్తి, గొడ్డలి పోటు విషయంలో వైఎస్ జగన్ డ్రామాలు అందరూ చూశారని చెప్పారు. గత ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా మీరు ఇవ్వలేదంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. తమ అధికారులు ఇచ్చిన సమాచారం తప్పు అని నిరూపించాలన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి దీనిపై చర్చించాలంటూ వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. ప్రజలందరి కుటుంబాల్లో ఆనందం చూడటమే తమ కూటమి ప్రభుత్వం ఉద్దేశమని స్పష్టం చేశారు. ఎపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతుందని వివరించారు. దీనిపై త్వరలో నివేదిక వస్తుందనే డీఎస్సీపై బురద జల్లుతున్నారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు.ఇలాంటి అబద్ధాల ప్రచారంతో ఈ సారి జగన్ ఎమ్మెల్యే కూడా కాలేడన్నారు. గ్రూప్ వన్ అక్రమాలపై కోర్టు ఆదేశాలతో విచారణ జరుగుతుందన్నారు. ఎపీపీఎస్సీలో అవకతవకలు బయటకు వచ్చిన తర్వాత చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్లోబల్ ప్రచారంతో ప్రజలను వైసీపీ నాయకులు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో ఎంపికై 16 వేల మంది ఉద్యోగాలు చేసుకుంటున్నారని తెలిపారు. తొమ్మిది నెలల తర్వాత ఇప్పుడు అల్లరి చేస్తున్నారని చెప్పారు. అంటే జగన్ ఇప్పటి వరకు కుంభకర్ణుడిలా నిద్ర ఎదీనిపై చర్చించాలంటూ వైఎస్ జగన్‌కు సవాల్ తున్నారా? అని ప్రశ్నించారు. అధికారులు చెప్పింది కూడా వినే పరిస్థితిలో వారు లేరన్నారు. వాళ్ల ఉద్దేశం అబద్ధాలు ప్రచారం చేయడం.. అందుకే వారికి మంచి కనిపించదు.. వినిపించదని వ్యంగ్యంగా అన్నారు. స్పోర్ట్స్ కోటాపై అల్లరి చేస్తున్న వైసీపీ నేతలకు అధికారులు వివరణ ఇచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీ కోసం నిర్వహించిన పరీక్షల్లో నిజంగా అభ్యంతరాలు ఉంటే వాటిపి తామూ పరిగణలోకి తీసుకుంటామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

# సంక్షేమ క్యాలెండర్ సిద్ధం చేయండి.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**అమరావతి:** కాపు కార్పొరేషన్ నిధులు వెంటనే వినియోగించాలని స్పష్టీకరణవెలగపూడి సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు కొనసాగింది. ఇవాళ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ విధానాలపై కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేలా ఏయే పథకాన్ని ఏ తేదీన అందిస్తున్నామో స్పష్టంగా పేర్కొంటూ ఒక 'సంక్షేమ క్యాలెండర్' రూపొందించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అంతేగాక ప్రభుత్వం అందిస్తున్న నగదును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా వారిలో ఆర్థిక అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.కులవృత్తులకు ఊతమిచ్చేలా, వాటికి విలువ జోడించే (వాల్యూ అడిషన్) కార్యాచరణ సిద్ధం చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. చేనేత, చేతివృత్తుల కేంద్రాలను కేవలం అమ్మకపు కేంద్రాలుగా కాకుండా, ప్రజలకు ఒక అనుభూతిని పంచే 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు'గా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. కాపు కార్పొరేషన్ రుణాల విషయంలో ఎక్కడైనా నిధులు అందుబాటులో ఉంటే తక్షణమే వాటిని వినియోగించాలని, నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేస్తానని హామీ



ఇచ్చారు.'ఫ్యామిలీ మ్యాపింగ్'పై ముఖ్యమంత్రి అసంతృప్తి గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన 'ఫ్యామిలీ మ్యాపింగ్' విధానంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ఇష్టానుసారంగా పెన్షన్లు, ఇళ్లు కేటాయించారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మన కాన్సెప్ట్ 'కంబైన్డ్ ఫ్యామిలీ' అని, పెద్ద కుటుంబాలకు అధిక ప్రయోజనాలు చేకూరేలా నూతన విధానాలు రూపొందించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.మైనార్టీల సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణపై సీఎం ప్రత్యేక దృష్టి మైనార్టీల సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. వక్ఫ్ బోర్డుకు లెక్కలేనన్ని భూములు ఉన్నప్పటికీ, ఆదాయం మాత్రం నామమాత్రంగానే వస్తోందని అన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఒక్కరోజే రూ.7 కోట్ల ఆదాయం వస్తుంటే, వేల ఎకరాల ఆస్తులున్న వక్ఫ్ బోర్డు ఆదాయం ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేసి, ఆస్తుల నుంచి ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించి మైనార్టీ కమ్యూనిటీకి న్యాయం చేయాలని ఆదేశించారు. "మైనార్టీలు బలహీనంగా ఉన్నారు, వారి కోసం పనిచేయాల్సిన మీరూ బలహీనంగానే ఉన్నారు. ఇకనైనా వారికోసం గట్టిగా పనిచేయండి" అని అధికారులకు స్పష్టం చేశారు.

## జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్



**అమరావతి:** రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, అయితే దశాబ్దాల పాటు ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ అక్రమ ఆస్తుల కేసుల్లో విజయసాయిరెడ్డి ఏ-2గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు."జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ నేరాలు చేయడంలో పార్టనర్స్" అని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో విచ్చలవిడిగా సాగిన నాసిరకం, అక్రమ మద్యం సరఫరా వల్ల రాష్ట్రంలో ఏకంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది తీవ్ర అనారోగ్య పాలయ్యారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు వేలాది నాశనానికి కారణమైన జగన్, విఇద్దరూ ప్రజల కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.

## నేతన్నలకు గుడ్‌న్యూస్.. పెన్షన్ దరఖాస్తుకు తొలగిన కీలక అడ్డంకి..



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నేతన్న భరోసా పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో కీలక నిబంధన నుంచి సీఎం చంద్రబాబు సర్కార్ మినహాయింపు ఇచ్చింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బ్యాంకు స్టేట్‌మెంట్‌కు బదులుగా మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాలు అందిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. దీని వల్ల అర్హత ఉన్న నేతన్నలు దరఖాస్తు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. అర్హత ఉన్న నేతన్నలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. నేతన్నలకు ఆర్థికంగా మేలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత చెప్పారు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు - 13వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. ఈ నెల 12వ తేదీ నుంచి వరుస సెలవులు వస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్ట్యా ఆదివారం (13వ తేదీ) వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు, శ్రీవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైంది.సామాన్యులకే టీటీడీ పెద్దపీట : ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామివారి ఉచిత సర్వదర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వరుస సెలవులు రానున్నాయి. దీంతో రద్దీ



మరింత తీవ్రం కానుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు టీటీడీ చర్యలు చఇందులో భాగంగా 13వ తేదీ (ఆదివారం) వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారికంగా ప్రకటించింది. సిఫార్సు లేఖల స్వీకరణ నిలిపివేత : ఆది వారం వీఐపీ బ్రేక్ దర్శనాలకు వెచ్చించే సమయాన్ని పూర్తిగా సామాన్య భక్తులకకేటాయించనున్నారు. తద్వారా సామానుృలకు మరింత త్వరగా స్వామి వారి దర్శనభాగ్యం శనివారం రోజున ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేసింది. భక్తుల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వీఐపీలు అర్థం చేసుకోవాలని కోరింది. ప్రతి ఒక్కరూ టీటీడీకి సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.ఆల్ టైమ్ రికార్డ్ : మరోవైపు తిరుమల శ్రీవారికి గురువారం రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. రూ.6.93 కోట్ల కానుకలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. టీటీడీ చరిత్రలో ఒక్కరోజులో రూ.6 కోట్లకు పైగా హుండీ ఆదాయం రావడం చాలా అరుదు. గతంలో మూడు సార్లు మాత్రమే ఈ స్థాయి రికార్డు నమోదైంది. ఇప్పుడు తాజా ఆదాయంతో అది నాలుగోసారిగా రికార్డులకెక్కింది. కొందరు అజ్ఞాత భక్తులు భారీగా నగదు, కానుకలు హుండీలో సమర్పించడంతోనే ఈ స్థాయిలో రికార్డు ఆదాయం నమోదైనట్లు తెలుస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం.. రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

**అమరావతి :** స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మి కమిటీలో రుద్రరాజు, పల్లం రాజు, కృపారాణి, తులసిరెడ్డి తదితర నేతలు గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రచించాలని దిశానిర్దేశం ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత



కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

## ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి



**అమరావతి :**

గుంటూరు బాలిక మిస్సింగ్ కేసులో ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలంది. మూడు నెలలైనా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోయారు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా ఒక బాలిక ఆచూకీని కనిపెట్టలేకపోతున్నారా? అసలు మీరు విచారణ చేస్తున్నారంటే మేము నమ్మాలా? అని ప్రశ్నించింది. బాలికను రేపటిలోగా పరచాలని ఉన్నత న్యాయస్థానం డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

శనివారం,
సెప్టెంబర్ 12, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# సద్గుణాలు కలిగిన వారితోనే మాట్లాడాలి- వారితోనే స్నేహం



**ఢిల్లీ:** బ్రిక్స్ సదస్సు కోసం దేశ రాజధాని ఢిల్లీ ముస్తాబైంది. వివిధ దేశాల నేతల రాక ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రపంచ సంక్షేమాన్ని కాంక్షిస్తూ సదస్సులో సానుకూల, అర్థవంతమైన చర్చలు జరుగుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. "బ్రిక్స్ సదస్సు కోసం రానున్న రెండు, మూడు రోజుల్లో ప్రపంచంలోని పలు దేశాల నేతలు భారత్‌లో పర్యటించనున్నారు. ప్రపంచ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ అంశాలపై అర్థవంతమైన చర్చలు జరుగుతాయని నమ్ముతున్నాను. సద్గుణాలు కలిగిన వారితోనే మాట్లాడాలి. వారితో కలిసి పనిచేయాలి. వారితోనే చర్చలు, స్నేహం కొనసాగించాలి. దుర్గుణాలు కలిగినవారికి దూరంగా ఉండాలి" అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, శని, ఆదివారాల్లో ఢిల్లీలో బ్రిక్స్ కూటమి 18వ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత్‌కు రానున్న పలువురు దేశాధినేతలతో ప్రధాని మోదీ నేడు ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. మరోవైపు అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న జరిగిన ఉగ్రదాడులకు 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వామి వివేకానంద చారిత్రక ప్రసంగాన్ని గుర్తుచేసుకున్నారు. 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగో పార్లమెంటులో వివేకానంద చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, సహనం, విశ్వ ఆమోదం, సామరస్యం వంటి ఆయన సందేశాలు నేటికీ ఎంతో ప్రాధాన్యం కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 1893 సెప్టెంబర్ 11న చికాగోలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం భారతదేశ నాగరికతా స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అన్నారు. ఆయన స్ఫూర్తిదాయకమైన మాటలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. వివేకానంద చేసిన ప్రసంగంలోని కొన్ని భాగాలను మోదీ తన పోస్టులో ప్రస్తావించారు. ప్రపంచానికి సహనం, విశ్వ ఆమోదాన్ని బోధించిన మతానికి చెందినందుకు గర్వపడుతున్నానని వివేకానంద చెప్పిన మాటలను గుర్తు చేశారు. అన్ని మతాలను సత్యంగా అంగీకారత్ ఆశ్రయం ఇచ్చిందని తెలిపారు. మతాల మధ్య విభేదాలు, మతోన్మాదం, హింసకు వ్యతిరేకంగా కూడా ఆయన మాట్లాడారు. ఆయన అన్ని మతాలను అంగీకరిస్తామని అన్నారు. ఎవరు ఏ రూపంలో వచ్చినా చివరికి ఆయన వద్దకే చేరుకుంటాయనే భావనను వివరించారు. ఇదిలా ఉండగా 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన ఉగ్రదాడుల్లో అల్‌ఖైదాకు చెందిన 19 మంది ఉగ్రవాదులు అమెరికాపై దాడిలో భాగంగా నాలుగు విమానాలను హైజాక్ చేశారు. వాటిలో రెండు విమానాలు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌ను ఢీకొన్నాయి. మరో విమానం వర్జీనియాలోని ఆర్లింగ్టన్‌లో ఉన్న పెంటగాన్‌ను ఢీకొట్టింది. నాలుగో విమానం మాత్రం ప్రయాణికులు, సిబ్బంది నియంత్రణను తిరిగి పొందేందుకు ప్రయత్నించిన తర్వాత పెన్సిల్వేనియాలోని షాంక్స్‌విల్ సమీపంలో కూలిపోయింది. ఈ దాడుల్లో అమెరికా అధికారిక గణాంకాల ప్రకారం 2,977 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విధానాలు, సైనిక కార్యకలాపాలు, దేశీయ భద్రతా చర్యల్లో భారీ మార్పులకు దారితీసింది. ఆ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమెరికా ఏటా స్మరించుకుంటోంది. న్యూయార్క్‌లోని గ్రౌండ్ జీరో వద్ద బాధితుల కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొనే స్మరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మృతుల పేర్లను కుటుంబ సభ్యులు, సన్నిహితులు బిగ్గరగా చదువుతారు.

## కశ్మీరీలను జైలుకు పంపాలనుకుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..




**జమ్మూకశ్మీర్ :**వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు .పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. కాగా, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలను గౌరవిస్తూ పాటలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తమ కూటమి భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు సూచించారు. అయితే కాంగ్రెస్ సూచనను పక్కన పెట్టి ఫిల్మ్ ఫెస్టివల్‌లో వందేమాత్రం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనిపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది

'అధికారిక కార్యక్రమాల్లో పూర్తి 'వందేమాతరం'ను ఆలపించడం తప్పనిసరి ఈ అంశంపై కాంగ్రెస్‌కు అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో చట్టం ఏర్పడకుండా అడ్డుకోవాల్సింది. మా పార్టీ పూర్తి 'వందేమాతరం'ను ఎప్పుడూ అధికారికంగా స్వీకరించలేదు. భవిష్యత్తులోనూ స్వీకరించబోదు. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం, నిబంధనలను మాత్రం పాటిస్తాం. జాతీయ గేయాన్ని ఆలపించే సమయంలో గౌరవ సూచకంగా నిలబడకపోతే చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. జాతీయ గేయాన్ని అగౌరవపరిచి మేమందరం జైలుకెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటోందా' అని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

## ఢిల్లీ బస్సులో గ్యాంగ్ రేప్.. 3 నెలల్లో ఆ బస్సుకు 12 సార్లు జరిమానా



**మథుర:** ఢిల్లీలో ప్రైవేటు స్లీపర్ బస్సులో సామూహిక అత్యాచార ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. గ్రేటర్ నోయిడాకు ప్రయాణిస్తున్న 16 ఏళ్ల బాలికపై.. స్లీపర్ బస్సు డ్రైవర్, కండెక్టర్ గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. ఈ ఘటన ఆగస్టు 4వ తేదీన జరిగింది. అయితే ఆ బస్సును ఏప్రిల్‌లో ఫిరోజాబాద్‌లో రిజిస్టర్ చేశారు. గడిచిన మూడు నెలల్లో ఆ బస్సు 12 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడింది. ఆ అంశంలో 12 సార్లు బస్సుకు జరిమానా విధించినట్లు పోలీసులు వెల్లడించారు. దీంట్లో యమునా ఎక్స్‌ప్రెస్‌వే మీదే 9 సార్లు ఉల్లంఘన జరిగినట్లు తెలిపారు. దాదాపు అన్ని సార్లు ఓవర్ స్పీడింగ్ కింద ఫైన్ వేశారు. నోయిడాలోని సెక్టార్ 63కు వెళ్లేందుకు 16 ఏళ్ల బాలిక ఖూ 83 జు 3789 బస్సు ఎక్కింది. అయితే ఆ బస్సులో అత్యాచారానికి పాల్పడిన తర్వాత ఆమెను ఢిల్లీలోని కశ్మీర్ గేటు వద్ద నిందితులు వదిలేశారు. కశ్మీర్ గేట్ పోలీసు స్టేషన్‌లో ఆ బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బస్సును సీజ్ చేశారు. డ్రైవర్ కుల్దీప్, కండెక్టర్ సందీప్‌ను అరెస్టు చేశారు. ఆ ఇద్దరూ కాన్పూర్ వాసులే. స్లీపర్ బస్సుకు మథురలోనే 8 చలాన్లు జారీ అయినట్లు ఏఎస్పీ సురేశ్ చంద్ర రావత్ తెలిపారు. ఆ బస్సు మీద మొత్తం 63వేల ఫైన్ ఉన్నదని పోలీసులు వెల్లడించారు. వరుసగా ఆరు రోజు ఓవర్ స్పీడ్ వల్ల 24 వేల ఫైన్ పడింది. ఓ సారి అక్రమ పార్కింగ్, హైవేపై ప్రయాణికుల్ని ఎక్కించుకోవడం లాంటి ఫైన్ కూడా ఉన్నది. రిఫ్‌లెక్టర్ టేప్‌తో పాటు ఇతర అంశాల్లోనూ ఆ బస్సుకు ఫైన్ పడింది.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదాలు- 15 మంది మృతి!



మహారాష్ట్రలో వరుస రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. భండారా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు నాందేడ్ జిల్లాలో గ సాయంత్రం ప్యాసింజర్ వ్యాన్, ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. రెండు ప్రమాదాల్లో కలిపి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. భండారాలో ఘోర ప్రమాదంభండారా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లఖ్నీ తాలూకాలోని మనేగావ్, పింపల్గావ్ మధ్య జాతీయ రహదారి-53పై ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు పిల్లలతో సహా కనీసం తొమ్మిది మంది మృతి చెందారు. కొంతమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. పికప్ వాహనంలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన ఓ మహిళను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. ఆ కార్యక్రమానికి వెళ్తుండగాప్రమాదానికి గురైన పికప్ వాహనంలో ఉన్నవారు ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్ నుంచి నాగ్‌పూర్‌కు వెళ్తున్నారు. ఓ మతపరమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు జాతీయ రహదారి-53 మీదుగా ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ పెట్రోల్ పంప్ నుంచి ట్రక్కు హైవేపైకి ప్రవేశించే సమయంలో వేగంగా వస్తున్న పికప్ వాహనం డ్రైవర్ అదుపు తప్పాడు. దీంతో పికప్ వాహనం ట్రక్కును ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి వాహనం తీవ్రంగా దెబ్బతింది. అందులో ప్రయాణిస్తున్న పలువురు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సహకారంతో సహాయక చర్యలు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే గడేగావ్‌లోని హైవే పోలీస్ అసిస్టెన్స్ సెంటర్ అధిపతి రవీంద్ర రేవాత్కర్ తన బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక గ్రామస్థుల సహాయంతో వాహనంలో చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స కోసం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన తర్వాత పికప్ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. అతడి కోసం గాలింపు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నాందేడ్‌లో మరో ఘోరం మహారాష్ట్రలో మరోవైపు నాందేడ్ జిల్లాలో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నాందేడ్-భోకర్ రహదారిపై సీతాఖండి సమీపంలో సాయంత్రం 7 గంటల సమయంలో ప్యాసింజర్ వ్యాన్, ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణికులతో వెళ్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ నాందేడ్ నుంచి భోకర్ వైపు వెళ్తోంది. మార్గమధ్యంలో సీతాఖండి ఘాట్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రక్కు వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రక్కు వేగంగా వచ్చి ఢీకొనడంతో వ్యాన్ పూర్తిగా నుజ్జునుజ్జయింది. వ్యాన్‌లో చిక్కుకున్న క్షతగాత్రులు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వ్యాన్‌లో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి అత్యవసర చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# బ్రిక్స్' సదస్సు వేళ ఢిల్లీలో హై అలర్ట్:



**ఢిల్లీ:** ఢిల్లీ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ఎలా ఒంటి ఆటంకం రాకుండా పోలీసులు, కేంద్ర భద్రతా, నిఘా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా ఇంటెలిజెన్స్ బ్యూరో నుంచి వచ్చిన హెచ్చరికలతో దేశ రాజధానిలో నిఘాను మరింత పెంచారు. వీవీఐపీల రాకపోకలకు సంబంధించిన మార్గాల్లో భద్రతా ఏర్పాట్లను దాటుకుని లోపలికి చొరబడటం, నిరసనలు, గ్రాఫిటీ, డ్రోన్లతో ఇబ్బందులు సృష్టించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. బ్రిక్స్ సదస్సుకు వివిధ దేశాల ముఖ్య నేతలు, ప్రతినిధులు హాజరుకానున్నారు. దీంతో వారి రాకపోకలకు సంబంధించిన మార్గాలు అత్యంత కీలకంగా మారాయి. ఆ మార్గాల్లో ఎక్కడైనా చిన్నపాటి భద్రతా లోపం కనిపించినా దాన్ని ఆసరాగా చేసుకుని నిరసనకారులు లేదా ఇతర వ్యక్తులు అంతరాయం కలిగించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే వీవీఐపీ మార్గాల్లో నిఘాను పెంచడంతో పాటు అనుమానాస్పద కదలికలపై వెంటనే సమాచారం అందేలా సమన్వయం చేస్తున్నారు. భద్రతా వ్యవస్థ సిద్ధంసదస్సు జరిగే ప్రాంతాలతో పాటు విదేశీ ప్రతినిధులు బస చేసే అవకాశం ఉన్న హోటళ్లు, కీలక ప్రభుత్వ భవనాలు, రవాణా కేంద్రాలు, ఇవీవీఐపీ మార్గాల్లో నిఘాను పెంచడంతో పాటు తర ముఖ్యమైన ప్రాంతాలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలిక కనిపిస్తే వెంటనే స్పందించేలా భద్రతా వ్యవస్థను సిద్ధం చేస్తున్నారు. ఈసారి భద్రతా సంస్థలకు మరో ప్రధాన ఆందోళన డ్రోన్ల ముప్పు. సదస్సు ప్రాంతాల సమీపంలో అనధికారికంగా డ్రోన్లు ఎగురవేసే ప్రయత్నాలు జరిగే అవకాశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అందుకే డ్రోన్ కార్యకలాపాలపై నిఘాను పెంచారు. భద్రతా పరిమితుల్లోకి ఎలాంటి అనుమతి లేని పరికరాలు ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో గ్రాఫిటీ ద్వారా నిరసన సందేశాలు రాసే ప్రయత్నాలపైనా నిఘా పెట్టారు. సదస్సుకు సంబంధించిన కీలక ప్రాంతాల్లో ఇలాంటి చర్యలు జరిగితే అంతర్జాతీయంగా కూడా దృష్టి పడే అవకాశం ఉండటంతో ముందుగానే వాటిని అడ్డుకోవాలని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. చైనా, రష్యా అంశాలపైనా ఫోకస్బ్రిక్స్‌లో పాల్గొనే దేశాలకు సంబంధించిన సున్నితమైన అంశాలను కూడా భద్రతా సంస్థలు పరిశీలిస్తున్నాయి. ముఖ్యంగా చైనాకు సంబంధించిన టిబెట్ సమస్య, రష్యాకు సంబంధించిన కొన్ని సున్నితమైన అంశాలను నిరసనలకు ఉపయోగించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సంబంధిత అంశాలపై గతంలో నిరసనలు చేసిన వర్గాల కదలికలను కూడా అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే నిర్దిష్టంగా ఏదైనా పెద్ద నిరసన జరగబోతోందనే విషయం కంటే సదస్సు సమయంలో సున్నితమైన అంశాలను ఆసరాగా చేసుకుని ఆకస్మికంగా ఆందోళనలు మొదలయ్యే అవకాశాన్ని భద్రతా సంస్థలు పరిగణనలోకి తీసుకున్నాయి. ఖలిస్థాన్‌కు సంబంధించిన ముప్పును కూడా భద్రతా అంచనాల్లో భాగంగా చేర్చారు. ఈ అంశానికి సంబంధించి అప్పుడప్పుడు ఈమెయిల్స్, ఇతర సమాచార రూపంలో హెచ్చరికలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. బ్రిక్స్ వంటి అత్యంత కీలక అంతర్జాతీయ సమావేశం సమయంలో ఎలాంటి జరిగినా అది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉండజాగ్రత్తలు

## ఇరాన్ యుద్ధం ముగిసినట్లేనా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్లాన్ ఏంటి



**ఇరాన్-అమెరికా:** యుద్ధం ప్రారంభమై ఆరు నెలలు గడిచింది. ఇప్పటికే అప్పుడప్పుడూ దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం ముగిసిందని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగా ప్రకటన చేసేందుకు ట్రంప్ కార్యాలయం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో హోర్ముజ్ జలసంధితోపాటు, మిడిల్ ఈస్ట్‌లో సైన్యాన్ని మోహరించాలని కూడా అమెరికా భావిస్తోంది. యుద్ధాన్ని ముగిసినట్లు ప్రకటించడం, సైన్యాన్ని మోహరించడం వంటి అంశాలపై ట్రంప్ కార్యాలయం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన ఏమీ వెలువడలేదు. మరోవైపు.. మిడిల్ ఈస్ట్‌లో భారీగా అమెరికా సైన్యాన్ని మోహరించాలని ఆ దేశ రక్షణ శాఖ సెక్రెటరీ పీట్ హెగ్సెత్ ఆదేశించారు. గత ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కుంటోంది. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చమురు సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీంతో ట్రంప్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలో అవసరమైతే ఇరాన్‌తో కుదుర్చుకోవాలని భావించిన అణు ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనికి బదులుగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరవాలని ట్రంప్ కోరనున్నటు తెలుస్తోంది. ఈ విషయంలో ఇంకా ట్రంప్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## కెన్యాలో హెలికాప్టర్ కూలి ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌తో సహా ఏడుగురు మృతి

**కెన్యా:** కెన్యాలోని సంబురు కౌంటీలో బుధవారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ మిచెల్ సెన్సి-కాంటుగి, ఆయన భార్య స్టెఫానీ హోలిహాన్ తో సహా ఒక అమెరికన్ మీడియా ఎగ్జిక్యూటివ్, నలుగురు ఇతర అమెరికన్లతో సహా మొత్తం ఏడుగురు మరణించారు. లోయిసాబాలోని ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం నుంచి ఇవాసో నైరో నదికి హెలికాప్టర్ విహారయాత్రకు వెళుతుండగా ఉదయం 9:13 గంటలకు ఈ ప్రమాదం సంభవించిందని కెన్యా పౌర విమానయాన అథారిటీ ) తెలిపింది. హెలికాప్టర్ ప్రమాదంలో మిచెల్ సెన్సి-కాంటుగి మరణించినట్లు ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు గిల్లెర్మో లాసో పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తరపున అధ్యక్షుడి కార్యాలయం నివాళులర్పించింది. అమెరికా మీడియా కథనం ప్రకారం ఈ ప్రమాదంలో మరణించిన అమెరికన్లలో మయామి రెస్టారెంట్ యజమాని రోజర్ డువార్టే కూడా ఉన్నారు. కాగా, కెన్యాలో హెలికాప్టర్ ప్రమాదాలు తరుచుగా జరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. 2026 ఫిబ్రవరిలో రిఫ్ట్ వ్యాలీలోని నంది కౌంటీలో జరిగిన ఒక హెలికాప్టర్ ప్రమాదంలో పార్లమెంట్ సభ్యునితో సహా ఆరుగురు మరణించారు. అలాగే 2024లో దేశ పశ్చిమ ప్రాంతంలో 11 మందితో ప్రయాణిస్తున్న ఆర్మీ హెలికాప్టర్ కూలిపోవడంతో కేవలం ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. సైనిక అధిపతి జనరల్ ఫ్రాన్సిస్ ఒమోండి ఒగొల్లా మరణించారు. జూన్ 2021లో, రాజధాని నైరోబీ సమీపంలో ల్యాండింగ్ అవుతుండగా వారి హెలికాప్టర్ కూలిపోవడంతో కనీసం 10 మంది సైనికులు మరణించిన విషయం తెలిసిందే.

# నవంబర్ 30 కల్లా నివేదిక సమర్పించాల్సిందే- ఆరావళిపై కమిటీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్




**న్యూఢిల్లీ:** ఆరావళి పర్వత శ్రేణి పరిధి, నిర్వచనంపై తుది నివేదిక సమర్పించేందుకు హైపవర్ కమిటీకి సుప్రీంకోర్టు డెడ్?లైన్ విధించింది. మరో ఆరు నెలల గడువు కావాలని కమిటీ కోరగా, అందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. నివేదిక సమర్పించేందుకు నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గడువు ఇచ్చింది. ఈ లోగా నివేదిక ఇవ్వడంలో విఫలమైతే కమిటీని పూర్తిగా రద్దు చేసి కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని హెచ్చరించింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, దాని పరిరక్షణకు సంబంధించిన అంశంపై కొన్ని నెలల క్రితం సుప్రీంకోర్టు నియమించిన హైపవర్ కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. ఆ అంశంపై సమగ్రంగా, భవిష్యత్తులో కూడా సమర్థించగలిగేలా నివేదిక సిద్ధం చేయాలంటే మరింత సమయం అవసరమని కమిటీ ఇటీవల కోర్టును కోరింది. అందులో భాగంగా తుది నివేదిక సమర్పించేందుకు మరో ఆరు నెలల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. అయితే కమిటీ అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఆ వ్యవహారాన్ని సోమవారం విచారించింది. నవంబర్ 30లోగా తుది నివేదిక ఆరావళి అంశంపై నివేదికకు ఉన్న ప్రాధాన్యాన్ని కూడా స్పష్టం చేసింది. అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసి గడువులోగా నివేదిక ఇవ్వాలని సూచించింది. రెండు నెలల్లో నివేదిక సమర్పించలేకపోతే ప్రస్తుత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు